ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 03.02.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సంయుక్త పార్లమెంటరీ సంఘం JPC ఈరోజు లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు 2024 నివేదికను సమర్పించనుంది.
2. దేశంలోని యువత ప్రస్తుత ఆస్తిత్వ సవాళ్లపై దృష్టి సారిచాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
3. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రచారానికి గడువు ఈ రోజుతో ముగుస్తుంది.
4. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన పురుషుల T-20 క్రికెట్ ఐదవ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది.

---------------------

**JOINT PARLIAMENTARY COMMITTEE**

సంయుక్త పార్లమెంటరీ సంఘం JPC ఈరోజు లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు 2024 నివేదికను సమర్పించనుంది. 31 మంది సభ్యులతో కూడిన ఈ సంయుక్త పార్లమెంట్ సంఘానికి జగదాంభికా పాల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. JPC చైర్మన్ జగదాంభికా పాల్, బిజెపి ఎంపి సంజయ్ జైశ్వాల్ తో కలిసి వక్ఫ్ సవరణ బిల్లు 2024 సంయుక్త కమిటీ నివేదికను సమర్పించనున్నారు. కాగా గత నెల జనవరి 29వ తేదీన సవరించిన వక్ఫ్ సవరణ బిల్లు ముసాయిదాను JPC

ఆమోదించింది. అంతకు ముందు JPC 1995 వక్ఫ్ బిల్లు లోని 14 క్లాసులు సెక్షన్లలో 25 సవరణలు చేసింది. గత నెల 30వ తేదీన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించింది. కాగా జనవరి 31వ తేదీన ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగుతాయి.

**NSD**

-------------------

**VICE PRESIDENT-ILLEGAL MIGRANTS**

దేశంలోని యువత ప్రస్తుత సవాళ్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి  జగదీప్ ధన్కడ్ అన్నారు. దేశ రాజధానిలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెట్స్ ఆఫ్ ఇండియా ICAI నిర్వహించిన వరల్డ్ ఫోరం ఆఫ్ అకౌంటెంట్స్ సదస్సులో జగదీప్ ధన్కడ్  పాల్గొన్నారు.  దేశ వ్యతిరేక కథనాలను నిర్వీర్యం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థిక జాతీయవాద స్ఫూర్తిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని ఉప రాష్ట్రపతి తెలిపారు.

**NSD**

-------------------

**MORN. MAHAKUMBH - AMRIT SNAN**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయోగ్ రాజ్ లో వసంత పంచమి సందర్భంగా మహా కుంభమేళలో మూడవ అమృత స్నానం జరుగుతుంది. మహా కుంభమేళలో అత్యంత ముఖ్యమైనది పవిత్రమైనదిగా ఈ అమృత స్నానాన్ని ఆచరిస్తారు. మొదటి రెండు అమృత స్నానాలు జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి రోజున

జనవరి 29వ తేదీ మౌని అమావాస్యనాడు జరిగాయి. కాగా మహానిర్వాని పంచాయతీ Akada,  shambhu panchayati atal akhara లు ఈ ఉదయం త్రివేణి సంగమంలో మొదటి పవిత్ర స్నానాలు చేస్తాయి. కుంభమేళా ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్ల దృష్ట్యా పారా మిలిటరీ బలగాలతో సహా 50 వేల మంది పోలీస్ బలగాలను మోహరించారు.  ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళా ప్రాంతంలో పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలుచేసింది. కుంభమేళ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా ప్రకటించింది. ప్రపంచ అతిపెద్ద మతపరమైన సమ్మేళనంగా గుర్తింపు పొందిన ఈ మహా కుంభమేళా గత నెల జనవరి 13వ తేదీన ప్రారంభమైంది. ఇప్పటివరకు 35 కోట్ల మందికి పైగా భక్తులు  సంఘంలో పవిత్ర స్నానాలు ఆచరించారు.

**NSD**

---------------------

**మహా కుంభ మేళా**

గత నెల 29న జరిగిన ఘోరమైన తొక్కిసలాటను దృష్టిలో పెట్టుకొని బసంత్ పంచమి నేపథ్యంలో మహాకుంభమేళాలో ఈ రోజు జరిగే ఆఖరి 'అమృత స్నాన్'  సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని  ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు సుమారు ఐదు కోట్ల మంది  భక్తులు, యాత్రికులు పవిత్ర స్నానాలు చేస్తారని అంచనా వేస్తున్నారు.  అధికారులు రద్దీని నియంత్రించేందుకు

"ఆపరేషన్ ఎలెవెన్" అమలు చేస్తున్నారు. యాత్రికుల సజావుగా వెళ్లడానికి, త్రివేణి ఘాట్‌ల వద్ద రద్దీని నివారించడానికి మేళా ప్రాంతంలో వన్-వే ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బారికేడ్ల సంఖ్యను పెంచడంతో పాటు అదనపు పోలీసు బలగాలను మోహరించారు.

**పీటీఐ**

-------------------

**KARNATAKA-STEEL PLANT**

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కేంద్ర కార్యక్రమాలను నిలిపివేసి రాజకీయ ప్రతీకార చర్యకు పాల్పడుతోందని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఆరోపించారు. నిన్న హసన్‌లో మీడియాతో కుమారస్వామి మాట్లాడుతూ, మంగళూరులోని కుద్రేముఖ్ ఇనుప ఖనిజం కంపెనీ ప్లాంట్‌ను మూసివేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. కర్ణాటక అభివృద్ధికి ప్రధానమంత్రి మద్దతు ఇచ్చారని, మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలను నరేంద్ర మోదీ అంగీకరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు దేవదారి మైనింగ్ ప్రాజెక్టును పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాలను రాజకీయ వైరంతోనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో కుద్రేముఖ్ ప్లాంట్‌లోని వందలాది మంది కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారని అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడుతుందని కుమారస్వామి అన్నారు. HMT ప్రభుత్వ రంగ సంస్థను

పునరుద్ధరించే ప్రయత్నంలో, అటవీ శాఖ భూ వివాదం సాకుతో కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని కుమారస్వామి అన్నారు.

**NSD**

--------------------

**MORN. DELHI CAMPAIGNING**

ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రచారానికి గడువు ఈ రోజుతో ముగుస్తుంది. దేశ రాజధాని లో ఓటర్లను ఆకర్షించేందుకు బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రచార కర్తలు రోడ్ షోలు ,ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. కాగా 70 మంది సభ్యుల గల ఢిల్లీ శాసనసభకు బుధవారం , ఎన్నికలు జరుగుతాయి. శనివారం రోజు ఓట్లు లెక్కిస్తారు. ఢిల్లీలో బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. దాదాపు ఒక కోటి 56 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. దేశ రాజధానిలో 13 వేల 760 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఎన్నికల సంఘం స్నేహపూర్వక ఓటర్ చర్యలను చేపడుతుంది. ఓటింగ్ ను సజావుగా, వేగంగా నిర్వహించేందుకు క్యూనిర్వాహణ పరిష్కారం QMS యాప్ ను ప్రారంభించింది. ఓటింగ్ రోజున భద్రత ఏర్పాట్ల దృష్ట్యా 19 వేల హోంగార్డులు , 220 CAPF కంపెనీలను మోహరించనున్నారు.

**NSD**

--------------------------

## CBDT CHAIRMAN - NEW TAX REGIME

కేంద్ర బడ్జెట్ లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు వల్ల 90 శాతం మంది వ్యక్తిగత పన్నుదారులు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటారని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డ్ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు. కొత్త విధానంలో పాత పద్ధతుల మాదిరిగా మినహాయింపులు, తగ్గింపులు ఉండవని ఆయన చెప్పారు. పన్ను మదింపు సులభతరం కావడం వల్ల నిపుణుల సహాయం లేకుండానే ఐటిఆర్ దాఖలు చేయగలుగుతారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 75 శాతం మంది వ్యక్తులు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నారని తెలిపారు

**NSD**

---------------------

## JAPAN-SATELLITE

జపాన్ అంతరిక్ష సంస్థ H3 రాకెట్‌లో నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. కాగా జపాన్ దేశంలో నావిగేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ H3 రాకెట్ ను నైరుతి జపాన్ ద్వీపంలోని తనేగాషిమా అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించారు.రెండు వారాల్లో జియోస్పేషియల్ కక్ష్యలోకి ఈ ఉఫగ్రహం చేరుకుంటుందని భావిస్తున్నారు. కాగా జపాన్ కు ప్రస్తుతం క్వాసీ-జెనిత్ అనే ఉపగ్రహ వ్యవస్థ ఉంది. వాతావరణం కారణంగా ఒక రోజు ఆలస్యంగా ఈ ప్రయోగం జరిగింది.

**NSD**

--------------------

**RISHI SUNAK-MUMBAI VISIT**

యూకే మాజీ ప్రధానమంత్రి Rishi sunak దక్షిణ ముంబైలోని parsee జింఖానాను నిన్న సందర్శించి క్రికెట్ ఆటను తిలకించారు. క్రికెట్ ఆటలేకుండా ముంబై పర్యటన పూర్తి అవ్వదని సామాజిక మాధ్యమం ఎక్స్ లో rishi sunak పేర్కొన్నారు. Parsee gymkana క్లబ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

**NSD**

---------------------

**MEN'S T-20 CRICKET**

ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన పురుషుల T-20 క్రికెట్ ఐదవ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ 150 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐదు మ్యాచ్ లా సిరీస్ ను భారత్ 4- 1 తో గెలుచుకుంది. భారత్ నిర్దేశించిన 248 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ జట్టు కేవలం 10.3 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ 55 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత జట్టులో మహ్మద్ షమీ మూడు వికెట్లు తీయగా, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, అభిషేక్ శర్మ తలో రెండు వికెట్లు తీశారు, రవి బిష్ణోయ్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. 54 బంతుల్లో అభిషేక్ శర్మ 135 పరుగుల చేసి అద్భుత ప్రదర్శన కనబరిచారు.T20I ఇన్నింగ్స్ లో

అత్యధిక సిక్సర్లు (13) చేసిన క్రికెటర్ గా రికార్డును సృష్టించారు. ఇంగ్లండ్ తరఫున బ్రైడన్ కార్స్ మూడు వికెట్లు, మార్క్ వుడ్ రెండు వికెట్లు, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్‌టన్, ఆదిల్ రషీద్ ఒక్కో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్ శర్మ, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా వరుణ్ చక్రవర్తి ఎంపికయ్యారు.

**NSD**

------------------------

**NMCC-CLEANLINESS DRIVE**

నిన్న ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవ సందర్భంగా బేలాపూర్ లోని తీర ప్రాంతంలో నేవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. రెండు సామాజిక సంస్థల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి నావి ముంబై ప్రాంతంలోని కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**NSD**

-------------------------

**SKS MP-I**

**03.02.2025**

**JOINT PARLIAMENTARY COMMITTEE**

The report of the Joint Committee on the Waqf (Amendment) Bill, 2024, is to be presented in the Lok Sabha today. Jagdambika Pal, the Chairman of the Joint Parliamentary Committee (JPC) on the Waqf (Amendment) Bill, along with BJP MP Sanjay Jaiswal, will present the report of the Joint Committee on the Waqf (Amendment) Bill, 2024. They will also lay on the table the record of evidence given before the Joint Committee. The report was presented to Lok Sabha Speaker Om Birla on

January 30, 2025. The JPC on the Waqf (Amendment) Bill adopted the draft report and the amended revised bill on Wednesday, January 29. However, the opposition leaders submitted their dissent notes on the report. The JPC had earlier cleared the Waqf Bill 1995 with 25 amendments across 14 clauses and sections. The Budget session of Parliament began on January 31 and will continue till April 4.<>

**NET/0427 HRS**

**SKS MP-I**

**03.02.2025**

**VICE PRESIDENT-ILLEGAL MIGRANTS**

Vice President Jagdeep Dhankhar has said that the country cannot have millions of illegal migrants and allow the electoral politics to be disturbed by demographic dislocations, as he appealed to the youth to neutralise anti-national narratives.

Jagdeep Dhankhar, also the Chairman of the Rajya Sabha, voiced concerns over frequent disruptions in Parliament.

Speaking at the World Forum of Accountants (WOFA) conference, organised by the Institute of Chartered Accountants of India (ICAI) in the national capital yesterday, he said the youth should be concerned about the existential challenges. Expressing concerns that some people and entities are not feeling good with the country's development journey, the Vice President also said there is a trend to generate sensation and narratives. Appealing to the youth, he said that power is in their hands to neutralise these anti-national narratives and to defeat those forces that are inimical to India.

The Vice President also stressed that there is a need to imbibe the spirit of economic nationalism, as such an approach will be beneficial for the Indian economy.<>

**PTI/0435 HRS**

**SKS :: HK MP-I**

**03.02.2025**

**MORN. MAHAKUMBH - AMRIT SNAN**

The third Amrit Sanan of Mahakumbh is underway on the occasion of Basant Panchami in Prayagraj, Uttar Pradesh. The amrit snan is the most significant and sacred ritual of the Maha Kumbh Mela. The first two Amrit Snan took place on 14th January, Makar Sankranti and 29th January on Mauni Amavasya.

Among the 13 Akharas, each Akhara has been notified of its designated time and sequence. The Mahanirvani Panchayati Akhara and Shambhu Panchayti Atal Akhara will be the first Akhara to take the holy dip at the Triveni Sangam this morning. Over 50 thousand police personnel, including paramilitary forces have been deployed to ensure the safety and security.

The Uttar Pradesh government has implemented a robust security plan and the Mela area of Mahakumbh has been designated as no vehicle and no VIP zone. The Maha Kumbh Mela, recognized as the world's largest religious gathering, commenced on 13th January and more than 35 crore devotees have taken holy dip in sangam so far.**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/MAIL/0453 HRS**

**SKS MP-I**
**03.02.2025**
**MEN'S T-20 CRICKET**

In Mens' T-20 Cricket, India registered a whopping 150-run win against England in the fifth and final match of the series played at Wankhede Stadium in Mumbai last night and won the five-match by 4-1. Chasing a target of 248 runs set by India, the English side was bundled out for 97 runs in just 10.3 overs. Opener Philip Salt was the highest scorer for the side who slammed 55 runs. The second-highest run-getter for the visitors was Jacob Bethell who scored 10 runs. For hosts, Mohammed Shami snapped three wickets, Varun Chakravarthy, Shivam Dube and Abhishek Sharma grabbed two wickets each and Ravi Bishnoi took one wicket.

Earlier, after put into bat, Indian team scored 247 runs with loss of 9 wickets in the stipulated 20 overs. Abhishek Sharma played a starring role with the bat with a knock of 135 off 54 balls, which also saw him create the record for most sixes (13) by an Indian in a T20I innings. For England, three wickets were snapped by Brydon Carse, two wickets by Mark Wood

and one wicket each by Jofra Archer, Jamie Overton, and Adil Rashid. Abhishek Sharma was declared Player of the Match and Varun Chakravarthy was declared Player of the Series.<>
**NET/0423 HRS**

**SKS MP-I**
**03.02.2025**

**MORN. DELHI CAMPAIGNING**

Today is the last day of campaigning for the Delhi assembly elections. Leaders and star campaigners from BJP, AAP and Congress have left no stone unturned to woo the voters, with roadshows, door to door campaigns amd public meetings across the city. A total of 699 candidates are in the fray. Elections for the 70 member Delhi Assembly will be held on Wednesday, and the counting of votes will take place on Saturday. Our correspondent has filed this report.

**(VC ENG SUPARNA/HIN SAKLEN)**

***Delhi is witnessing a three way contest between BJP, Aam Aadmi Party and Congress in the polls. Over one crore 56 lakh voters are set to exercise their electoral franchise and decide the fate of the candidates. Voting will take place at 13 thousand seven hundred sixty polling stations in the National Capital. The Election Commission is taking various voter-friendly measures to ensure voter participation in the polls.***
***A Queue Management Solution, QMS app has been launched to make voting experience smoother and faster. More than 35 thousand Delhi Police personnel, 19 thousand home guards and 220 CAPF companies will be deployed for ensuring security on the day of voting. Saikia, Akashvani News Suparna, Delhi.***
**<><>SUPARNA/0358 HRS**

**JEETENDRA::KR NP-I**
**02.02.2025**
**RISHI SUNAK-MUMBAI VISIT (MUMBAI METRO)**

Former Prime Minister of the United Kingdom, Rishi Sunak, visited the Parsee Gymkhana in South Mumbai today and enjoyed a game of cricket, expressing his happiness at not getting out too many times. "No trip to Mumbai would be complete without a game of tennis ball cricket," Mr. Sunak wrote on 'X'. "Great to be with all of you at the Parsee Gymkhana Club for its anniversary celebrations. What an extraordinary achievement. So much history and so much exciting stuff to come. I managed not to get out too many times this morning," Sunak told reporters.

**<><><>ANKITA APTE/MUMBAI/MAIL/2321HRS.**

**JEETENDRA NP-I 02.02.2025**

**NMCC-CLEANLINESS DRIVE (MUMBAI METRO)**

On the occasion of World Wetlands Day, the Navi Mumbai Municipal Corporation organised a cleanliness drive at a seashore in Belapur, in collaboration with two social organisations, on Sunday. During the drive, participants collected more than 100 sacks of rubbish, including plastic bags, bottles, and single-use plastic. The participants also pledged to avoid using plastic, and cloth bags were distributed as part of the event. The event saw a large participation of students from colleges in the Navi Mumbai area.

**<><><>ANKITA APTE/MUMBAI/MAIL/2320HRS.**

**JEETENDRA NP-II 02.02.2025**

**JAPAN-SATELLITE**

Japan’s space agency today said that it has successfully launched a navigation satellite on its new flagship H3 rocket. The satellite was launched as the country seeks to have a more precise location positioning system of its own. The H3 rocket carrying the Michibiki 6 satellite lifted off from the Tanegashima Space Centre on a southwestern Japanese island. It is expected to reach its targeted geospatial orbit in about two weeks. Japan currently has the quasi-zenith satellite system, or QZSS, with four satellites for a regional navigation system that first went into operation in 2018. The Michibiki 6 will be the fifth of its network. Today’s launch, delayed by a day due to the weather, was the fourth consecutive successful flight for the H3 system.

**NET/0154HRS**

**SKS MP-I**
**03.02.2025**
**MEN'S T-20 CRICKET**

In Mens' T-20 Cricket, India registered a whopping 150-run win against England in the fifth and final match of the series played at Wankhede Stadium in Mumbai last night and won the five-match by 4-1. Chasing a target of 248 runs set by India, the English side was bundled out for 97 runs in just 10.3 overs. Opener Philip Salt was the highest scorer for the side who slammed 55 runs. The second-highest run-getter for the visitors was Jacob Bethell who scored 10 runs. For hosts, Mohammed Shami snapped three wickets, Varun Chakravarthy, Shivam Dube and Abhishek Sharma grabbed two wickets each and Ravi Bishnoi took one wicket.

Earlier, after put into bat, Indian team scored 247 runs with loss of 9 wickets in the stipulated 20 overs. Abhishek Sharma played a starring role with the bat with a knock of 135 off 54 balls, which also saw him create the record for most sixes (13) by an Indian in a T20I innings. For England, three wickets were snapped by Brydon Carse, two wickets by Mark Wood and one wicket each by Jofra Archer, Jamie Overton, and Adil Rashid. Abhishek Sharma was declared Player of the Match and Varun Chakravarthy was declared Player of the Series.<>

**NET/0423 HRS**

**KGS:MEENU EP-I**
**02.02.2025**

**KARNATAKA-STEEL PLANT**

Union Minister for Heavy Industries and Steel H D Kumaraswamy today alleged that the Congress government in Karnataka is engaging in political vendetta by stalling all the Central programmes. Speaking to media persons in Hassan today, he accused the Congress of plotting to shut down the Kudremukh Iron Ore Company plant in Mangaluru. Elaborating further, he said that the Prime Minister has supported Karnataka’s development and accepted the proposals from his ministry. But the Congress leaders are obstructing the efforts made to revive the Devadari mining project allegedly out of sheer political enmity. Due to which hundreds of workers in

Kudremukh plant have lost their job. In his effort to revive the HMT public sector company, Kumaraswamy said that the Congress is creating obstruction on the pretext of a land dispute by the Forest department. He informed that he is making efforts to revive the Bhadravathi Iron and Steel plant on the lines of his efforts made for the revival of Vizag steel plant. Reacting to the Budget presented by Finance Minister Nirmala Sitharaman, he said that its implementation will help us realise the vision of Viksit Bharat.<>

**<>Sudhindra / Bengaluru/MAIL/2041HRS.**

Shaken by the deadly January 29 stampede, top Uttar Pradesh government officials on Sunday stressed the compliance of Chief Minister Yogi Adityanath's directive of "zero-error" during the ongoing Maha Kumbh's final 'Amrit Snan' on Basant Panchami. The government said it expects five crore pilgrims to take the holy dip Monday, and several steps has been taken to ensure the event remains incident-free. "Operation Eleven" has been implemented for crowd management, one-way traffic system has been put in place in the mela area for smooth movement for pilgrims and preventing congestion at Triveni Ghats, barricades have been raised, and additional police forces deployed, particularly on pontoon bridges, to avoid any mishap.